చైతన్య స్రవంతి

[illegible]

రావెళ్ళ
వేంకటరామారావు

నవ ప్రచురణలు
గోకినెపల్లి 507 158

ప్రథమ ముద్రణ
ప్రతులు 1000
విజయదశమి
అక్టోబరు - 1977

వెల 6 00

ప్రతులు
విశాలాంధ్ర
పబ్లిషింగ్ హౌస్
ఏలూరురోడ్డు విజయవాడ 2

ముద్రణ
శివనిల్ ప్రింటర్స్
గాంధీచౌక్
ఖమ్మం 507 003

ప్రచురణ
నవప్రచురణలు
గోకినేపల్లి [S o] 507 158
ఖమ్మం జిల్లా (ఆం ప్ర)



పెంజీకటి పెకలించుకు కెంజాయలు ప్రసరించే మానవతా నవమందిర నిర్మాణానికి తన ఉత్సాహ ప్రోత్సాహాలందించడమే చైతన్య స్రవంతి ప్రధానోద్దేశ్యం శుభకామనలు జగతి పరుచుకున్నా ప్రగతిని ఉపలక్షించి తదభిముఖంగా జనమనములను తీర్చిదిద్దడమె పరమలక్ష్యం

ప్రకృతి అందచందాలు అమూల్యసంపదలు సార్వజనీనం కావాలనడంలో ఎలాంటి విప్రతిపత్తికి తావులేదు సామాజికపరం కాలేదు గనుక ప్రకృతి ప్రయోజనరహితమనే నైరాశ్యమే కూడనిది ప్రకృతిగానం సందేశాన్ని ప్రతి మనిషికీ వినిపించి వారిలో నిద్రాణమైయున్న శక్తియుక్తులను జాగృత పరచడమే చైతన్య స్రవంతి ధ్యేయం

ఈ ధ్యేయానికి అద్దంపట్టగల భావనాపటిమ భాషాశక్తి రెండూ నాలో లేవు అయినా గుండెలోతుల్లో గుబులొల్కుంటున్న అనుభవాలు అప్పుడప్పుడు బయల్పడి అక్షరరూపం దాల్చుతూనే వుంటాయి వాటి ప్రతిరూపమే యీ చైతన్య స్రవంతి

ఈ చైతన్య స్రవంతిలోని శిశువు లోకానికి దూరంగా మంచుమంచుపానువుల్లో ఉభయసంధ్యల తాండవఖేలనామాత్రుడే కాదు మంచికి ప్రతిరూపంగా మానవుల మనస్సుల్లో ప్రకాశిస్తున్నవాడు చెడ్డనుచూచి కినిసి తన చిచ్చుకంట నిప్పులెగజిమ్ము పరమగలవాడు వాడిగురించే యీ తపన

మతం కులం బలం ధనం రాజకీయం సాహిత్యం అన్నీ మానవునిలో మహాదేవుని ప్రతిష్ఠించె సాధనాలు కావాలి కానినాడు వాటి ఉనికికి అర్థమేలేదు ఆ మహాయత్నానికి ఏమాత్రమైనా సహాయపడగలిగితే చైతన్య ప్రవంతి ఆశయం ఫలించినట్లే

ఈ సంపుటిలోని కవితలు ఆంధ్రప్రభ ఆంధ్రపత్రిక ప్రగతి విశాలాంధ్ర పత్రికలు ఆదరించియా రేడియో వివిధ కేంద్రముల ద్వారా పరిచయమైనవే ఆయా పత్రికాధిపతులకు రేడియో కేంద్రములవారికి కృతజ్ఞతాభివందనములు

వివిధ విషయాలపైన వేరువేరు సమయాలలో వ్రాయబడిన ఈ చైతన్య ప్రవంతిలోని ఖండికలను ఏదీ వరుసగా ఇవ్వలేదు భావక్రమానుసరించి కొన్నింటి కూర్పు జరిగింది క్రమ ప్రతిపత్తులు మాత్రం కాలక్రమాన్ననుసరించి కూర్చటం జరిగింది

తమ రాష్ట్రీ గీతావళిలో ప్రథమస్థానమిచ్చి గౌరవించిన జాగృతి పత్రికాధిపతులకు అఖిలాంధ్ర కవితా పోటీల్లో ప్రథమబహుమతి నందజేసిన తెనాలి గుణాఢ్య ఫోరమ్‌వారికి ప్రత్యేకాభివందనములు

ఈ పుస్తకం వెలుగు చూడగలందులకు ఆర్థికంగా సహకరించిన ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి వారికీ గౌరవనీయ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావుగారికీ ఇండియన్ బ్యాంక్ ఖమ్మం బ్రాంచి మేనేజరు సాహితీ బంధువులు శ్రీ పై ప్రభాకరరావుగారికి వినయాంజలి

ఖమ్మం మండలం నుండి ఎగసి కవితాగగన వీధుల్లో
మహోజ్జ్వలంగా ప్రకాశిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఆస్థాన
కవివరేణ్యులు ఆత్మీయులు డా॥ దాశరథిగారికి

ఖమ్మం జిల్లా రచయితల సంఘాధ్యక్షులు సాహిత్య
అకాడమీ సభ్యులు సహృదయులు
శ్రీ కొలిపాక మధుసూదనరావుగారికి

బహుముఖ ప్రజ్ఞావంతులు శ్రీ కవిరాజమూర్తిగారికి

సుప్రసిద్ధ రచయితలు సాహితైషులు
శ్రీ హీరాలాల్ మోరియాగారికి

మృదుమధుర హృదయులు
డా॥ రామకృష్ణ రాయణంగారికి

స్వాతంత్ర్య సమరయోధులు శ్రేయోభిలాషులు
శ్రీ పొడపాటి నారాయణగారికి

సాహిత్యభూషణ శ్రీ పుల్లాభొట్ల వెంకటేశ్వర్లుగారికి

విమర్శకులు రచయితలు మిత్రులు
శ్రీ కౌముది గారికి

ఖమ్మం జిల్లా సహకార శాఖాధికారులు కల్పనా
ప్రియభావుకులు కవిమిత్రులు శ్రీ మహమ్మదలిగారికి

ప్రఖ్యాత నవలా రచయితలు
శ్రీ పాలడుగు వెంకటేశ్వరరావుగారికి

ప్రగతి కవి నాటక ప్రయోక్త
శ్రీ అంకిల కేశవులుగారికి

నాటక సాహిత్య ఉపాసకుడు అప్పపరెడ్డిపల్లె
దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ర[illegible] సీతారామయ్యగారికి

సరస కవిమిత్రుడు సాహిత్యాభిమాని
శ్రీ యర్రం విశ్వనాథం గుప్తాగారికి

ఖమ్మంజిల్లా రచయితల సహకార సంఘ కార్యదర్శి
మిత్రులు శ్రీ [illegible]దపల్లి వెంకట అప్పారావుగారికి

ప్ర[illegible] [illegible]కి అందంగా అచ్చువేసి ఇచ్చిన
మిత్రులు ఖమ్మం శివనిర్మల్ ప్రింటర్స్
శ్రీ యం రాఘవరెడ్డిగారికి

సుప్రసిద్ధ కళాకారులు శ్రీ యం శంకర్‌రావు(బాలి)
గారికి హృదయ పూర్వకాభివందనాలు

కావ్యగానాలతో ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయ
విద్యార్థి లోకానికి సమాదరిస్తున్న హృదయ సాహితీ
ప్రపంచానికి వి[illegible]ర విజ్ఞులకు పెద్దలందరికీ
హార్దికాభివందనాలు

ఎప్పటికు నమస్కరిస్తూ—
రచయిత

గ[illegible]పల్లి
20—10—1977

ుడు సంఘటించెద ు

సాఖ్యాయాంచిక చి_ప్ర_ _ ౯

మంజుల భావాగుణ వి

మండిప ండీ ప్రు ుకి౯

ుుపెరావ ుష్కు్ర పెు

శెలు రాస్యకి రాంరాసి౯

కంఠులోకి వాౕకి ు

ఏంజాఏుౘ ఎషె క్షీణు౯

ముక్తగీతి

మానవ మంగళ విధాన
మామక కవితా నిధాన
జాగృతావనీ కారణ
మహాతాశయ పరిపూరణ

నవభారత జననీ !
నమో దివ్యధరణీ !

చలిత తటిచ్ఛలాంచల
ఫలితపూర్ణ భావాంచల
ఫలితకవన కుసుమాంచల
లలిత లలిత నాట్యాంచల

నవభారత జననీ !
నమో దివ్యధరణీ

ప్రకళా శిల్పాగ్రణి
గాయకజన నాయకమణి
భ్రుకుటీనట కుపితారుణ
ఛటోజ్జ్వలిత పటుధారిణి

నవభారత జననీ
నమో దివ్యధరణీ !

అఖిల సమరతాపహరణ
నిఖిల భువనశాంతివరణ
జీవచలన హేతుకరణ
సర్వప్రజారాగభరణ

నవభారత జనని
నమో దివ్యధరణీ

వేదవిహాత సామగాన
ధ్వనితగీత మధురపాన
సుధాస్రావ నిహాతదాన
పుణ్యశిఖాదీప్తమాన

నవభారత జనని
నమో దివ్యధరణీ

శివసుందరాకార!

ఆదిభిక్షువు శంఖ
మూది పలి[illegible]

ప్రథమ గానతాండవము
ప్రారంభము[illegible]

డమరుకస్వామి పద
గమనోద్ధృతుల[illegible]

ఝణఝణన్నాదముల
శ్రావ్యమొప్పు వే[illegible]

భృంగీశరాదుల నృ
[illegible]కరణసము వే[illegible]

ధిమిధిమిద్ధిమి ఝుటల
దిక్కులదరెడి వేళ

[illegible]డివెళ్వరదీర్ఘ
జటలు నర్తిలు వేళ

శిరముపై సురగంగ
తరంగలూగెడి వే[illegible]

గిలగలల లయతాళ
గతులుబల్కెడి వేళ

నగరోప జాబిల్లి
సొగసుచిందెడి వేళ

శూలిగళమున ఫణులు
సొక్కియాడెడి వేళ
ఫాలలోచనుకర క
పాలనటనము వేళ
గిరికుహర తరులొక్కట
మురువుచూపిన వేళ
నటరాట్టు ఆనంద
రసరాట్టు అగు వేళ
కల్పనాన్విత కళా
శిల్పముయి దొరకెనట

★

దక్షాధ్వరధ్వంస
అక్షివిప్పిన వేళ
నిటలాక్ష ప్రకటాగ్ని
చ్ఛటలుపెచిలిన వేళ
రుద్రభీమాటోప
రౌద్రముబికిన వేళ
శివశక్తి ఘూర్ణిల్లి
రవలువిమ్మిన వేళ
ఫణిభూషణుని మనో
గుణముచెదరిన వేళ
ధూర్జటి జ్వలితాన
నోరితుందగు వేళ

చైతన్య ప్రవంతి

పునుక తాలుపురేడు
కినుక బూనిన వేళ
క్రోధానలాభీల
భ్రుకుటి ముడివడు వేళ
కాత్యాయ నెంచ
[illegible]ము ప్రోగించువేళ
కాళికాలయాగ్ర
జ్వాలయురిసిన వేళ
రక్తజిహ్వాంచలిత
శక్తి కదలిన వేళ
ఎచవావాల్యక్రియల్
పరిభవిల్లెడి వేళ
ఖండపరశు ఘోర
గణము నడిపెడి వేళ
హరహరా యని పటల
ఘుటుగు నదిరెడు వేళ
శంకరుడు శాత్రవ
భయంకరుండగు వేళ
త్రిపుర విహారమూర్తై
శంభు మూనిన వేళ
అంధకాసురవైరి
వాదము దాల్చిన వేళ
విరూపాక్షుడు కినిస
వైరి దాకిన వేళ

స్మరహరుడు మదిగనలి
            సంహారుడగు వేళ
మాహేశ్వరుం డలిగి
            మరుని గూల్చిన వేళ
ఖట్వాంగధరు డలిగి
            భరముడించెడి వేళ
కాలభైరవ ప్రళయ
            గానము మొరసెనట!

★

ఆర్య అభినయముద్ర
            లంది నిలిచిన వేళ
శైలజ కళావిభవ
            సందీప్తయగు వేళ
చంచల మృగంచలము
            మించి వెలిగెడి వేళ
కలకంఠి కమనీయ
            గానమొలికెడి వేళ
తనుమధ్య మాకంప
            తావలోకన వేళ
మొలనూలు గజ్జియల
            కలరుతము విను వేళ
హైమవతీ నూపు
            రారవ శ్రుతి వేళ

చైతన్య ప్రవ

లలితపద విన్యాస
విలసనము గను వేళ
గిరికన్య లాస్యాన
హరుని గొల్చిన వేళ
బాలేందు ధరుడు నగ
బాలవశుడగు వేళ
ధననాథు ప్రియసఖుడు
జయవాధుపగు వేళ
పర్వతేశుని తనయి
పాణిగ్రహణ వేళ
చెక్కిటను రుద్రాణి
చుక్కదాల్చిన వేళ
శార్వాణి చరణముల
పారాణిపగు వేళ
సర్వమంగళ శివుని
సామేనుయగు వేళ
గిరిరాజుపై భవుడు
సుంనుతుడగు వేళ
లోలాక్షి కనుసన్న
లోజిక్కుకొను వేళ
కపగూడి దంపతులు
కలయుపందెడి వేళ
మధుర భావావేశ
సుధలునిండిన వేళ

శృంగారపేల వే
భంగిమల విరిసెనట

★

కాలకాలుడు విషము
గ్రోలి నిలిచిన వేళ
సమవర్తికై మోడ్చి
శల్యు గొల్చిన వేళ
పార్వతీనందభయ
పాలకుండగు వే
హా దేవుడు భక్త
మందారుడగు వె
వృషభాధిపుడు సాధు
హృదివసించెడు వేళ
పాశుపతము బొట్టు
పరముజేసిన వేళ
శ్రీకంఠరుడార్తి జన
శ్రీకరుండగు వేళ
జగతిలో నవప్రగతి
జనియించుచుండెనట !

★

ఆనాటి శివలీల
లవని గనుపింపవే ?

నయని ఊర్మ్మిహస్త్రికతు
          ధనములకు వెంగింది
ఫాలాక్ష టుబాహు
          ఎలము అలవంచెనా
కలశైలయిల బిండ
          గొటు శూలాగ్రమ్ము
యాస్త్ర చెయిబమ్మిలను
          బొలగిం చేందా ?
మనిష మెసున వి ము
          గని వెంపు గిటలుకొని
ఎ లుడిగి ఎనవన్న
          కసవు మెసవగ జనెన ?
ఆఱు మొగములసామి
          భీయపై దాగొనెన ?
యద్రయ్య భవదుగ్ర
          రౌద్రమ్ము చూపించు ?
వీరభద్రుల వేల
          వెలయింపు మిలనింపు
సర్వంసహా వ్యాప్త
          దుర్వార గర్వాంధ
కలుష పరిహారివై
          ఘన సత్యరూపవై
శివ సుందరాకార
          జీవనము సృష్టించు

8-12 1961

రుద్రాభిషేకం

పటుతర భ్రూకుటీ
నిటలోగ్ర సంభ్రాం
ఎవతారుణచ్ఛటా
గుంఫత జ్వలితాగ్ని
కొలా ాలాభీల

క్రోధభైరవమూర్తి!
కఠర మాలాలంప
కాపాల ముమ్మరా
చండ ఘంటోద్ఘోష
ఘండ నార్భటఘూమి
రోమోద్గ మాంచిత
రోష భీషణ స్ఫూర్తి!

ఫణిఫణోద్ధగధగిత
భయద దంష్ట్రామూల
రుధిర ధారాపూర
రుద్రగణ పరివేష్ట!
గళగరళ నిక్షిప్త
కాల భీమాకారం!

చైతన్య స్రవంతి

ఉగ్ర భావోన్మత్త
ఉన్మీల నాసాగ్ర
దురిత కిల్బిషగ్రీవ
పరిహార మాహోగ్ర
ఛిద్రఛిద్ర చ్ఛేది
ముద్రావలంబకా

పెయుమ్మ్మన శక్తి
ఎక్కుచిల్లగ రమ్మ్ము
అన్యాయ పటలముల
నాహుతిన్ గొనిపొమ్ము
అరివర్గ శీర్షోద్గ
మోత్త్రాలఁ శ్మరభ
జయ జయ మన్నిలింప
జయ గౌరి పర్యంక

జయ జయ మహాదేవ
జయలోక సంచాల
జయ జయ మహాశూల
జయ భద్రకాళా !

27—2—1965

సంవర్తనచ్ఛట

ఏది జ్వాలాభీల తూలిక
ప్రళయనేత్రుని దృక్కీలిక
కాలభైరవ భయదచాలిత
ఎలయికోలధ్వనిత విషయు
చండభాను ప్రచండధూమం
కలుష కంరవియంర పండిక
ఏది ఏదీ

దగ్ధఖాండవ దివాసయూపం
తుంగజలధి తరంగ గీతం
ఝర్ఝరీకృత ఘోషకలనా
జాయమాన మహోగ్రపాతం
భీమ వాతోద్ధూత సంభవ
భిదురఘాత విహారవ్రాతం
ఏది ఏదీ

జగతిదానవ స్వార్థశక్తుల
నగ్న తాండవ నృత్యఘోషం
రుధిరదాహప్రలోభమత్తత
వదలజేయు కరాళకాహళ
ధ్వానమున కెరలెత్తి పొంగిన
దళితజాతి విముక్తి వాహిని
ఏది ఏదీ

నా స్వామి

నింగిని నీలిమ గ్రమ్మఁగి చల్లని
పాల వెన్నెలలీను జాబిలి
వ్రాలసౌరులు పుణికికొని నా
ఎదను నింపితివోయి స్వామి

నిండుపున్నమ వెనిగ్గొని
నింగినంటగ పొంగులెత్తే
పాలకడలిని పసదనమ్ముల
కన్నులారగ గంటిస్వామి !

ఒక్కడా యరవిందమిత్రుడు
చెక్కిలంటగ చేరనకను
అంతంతకు అరిగి క్రోధ ని
దాఘ తీవ్రత దాల్చె స్వామి

మధురమంజుల సుధాపేశల
కథలతో నాహృదయమందున
రాగ జలనిధులావహింపగ
హేతువైవని ఎంతుస్వామి

15—5—1936

ఉగ్రయాగం

ఏయ్ రుద్రా
కాల నేత్రోజ్వలిత వృద్ధా!
ఎయ్ రుద్రా

ప్రళయ శంఖారావ భీకర
ఫాలనేత్ర కపాలికాధర!
పటహడమరుక భయదసంచయ
భుజగమండిత భూరిశూలా!

ధరణీమారక సురద్విషకృత
అణురణోద్గత వ్రణవిషజ్వర
దుర్జనోద్ధత బర్బరీకృత
పాశవికహత పాదముద్రా!

క్షుద్రమానవ రౌద్రవిస్తృత
కర్దమాతప కాలకంధర
శోకదుర్భర మూకబాధిత
లోకభద్రపినాక పాణీ!

చైత్ర స్రవంతి

శుభ్రజ్యోత్స్న సుగతిశాంతుల
ఎడల మా మనుగడల దీర్చర
సుప్త మానవ దీప్తికై పటు
శక్తి గూర్చర శంకరా భవ!

ఓయ్ రుద్రా
కాల నేత్రోజ్జ్వలిత రౌద్రా
ఓయ్ రుద్రా!

గచ్ఛతీతి జగత్

ఇది పురావిభవమ్మొ
లెదగా గర్వప్పొంగు
ఒటుటల ఘటా రి
పరివర్తార్ణవము

ఇట శౌర్య పెన్నిధుల్
వీరతాండవమాడ
పరరాజ మూర్ధముల్
ఒరిగి నేలన్ వ్రాలె

ఇది కళావైభవో —
ద్విదిత మణిమేఖలము
రచిత శిల్పానేక
రాజిత విహారమ్మొ

ఇటకావ్య ధారలే
ఎగసి సొగసుల మిగిలి
జిజ్ఞాసువుల మనో
విజ్ఞతను తరచినవి

ఇది ధాన్యములరాసు
లెత్తియోడల బనిచి
అన్నపూర్ణగ ఖ్యాతి
నందిన ధరాతలము

ఇట రత్నచయములే
వీథులందుఁ జూడ
గనుపట్టి కనుకట్టు
కలుగజేసెను మిగుల

ఇది సత్వభావ ధీ
నిధుల కనుసన్నలన్
సకల సౌభాగ్యాల
సంపుటీకరణమ్ము

ఇటశీల సంఘాత
పటుసత్య యోగార్ద్ర
నిక షోఫలమ్ముగాదె
నివ్వటిల్లిరి జనులు

ఇది చిత్తచాపల్య
వివశులౌ పాలకుల
మతిహీనమున దాస్య
మగ్నమై నవసినది

ఇట ప్రజాసంరంభ
వీచీహతాళులై
సామ్రాజ్య బృందముల్
సాగిపోయిరి వెసను

ఇది నెడు సంకీర్ణ
పదవీజ్వరాగ్రస్త
కులవర్గ విచ్ఛిన్న
కులిశాభి ఘాతమ్ము

ఇట త్యాగ నిరతులై
కటిబద్ధులై నిలచి
భావి తరముల యశో
భాగ్యముల దీర్చవలె

ఇది ఆత్మశోధనల
కిరవైన సమయమ్ము
చెలరేగు కలుషాల
తొలగించు కొనవలయు

ఇట యౌవనోద్భూత
నిటలాక్షి ఉదయించి
కుటిలాంధకారావ
గుంఠనము జీల్చవలె

ఇది భరత నరనారి
ఈప్సితోద్దేశమ్ము
సకలోర్వ శుభగాంఛ
సందెశమూలమ్ము

[illegible]
వాతఎచో మాధుర్య
సంపుల్ల నవరాగ
సంస్కృతుల్ జనియించు

14 7 1967

ఎక్కడికి పయనం?

దిన దినము జీవనో
ద్దీప్త భ్రమింపు యిలలు
ముసురు కొని యురులులను
మెసవి గ్రుంగ్రుత్రేచ్చె

చిరుప్రాయముల మనో
హర దృశ్యములు చెదరి
గుపురర నిరుద్యోగ
పరిపా మొదవినది

నైరాశ్య హేలా వి
నోదాల క్రీడలను
విపరీత కాముకో
ద్విపరియాప్తము దోచె

నాగరక భావనా
నగ్నతాండవకేళి
వలువలూడ్చిన చిత్ర
వైవిధ్యముల వెలసె

మానవత్వము రక్త
మసృణమ్మైన దోగి
మైనలది చెల్వార
మతిభ్రమణములు గలిగె

స్వేచ్ఛామనీషతా
సంధూరమె చెదరి
శాంత కల్హారమ
ధ్వాంతమున బడినగ్గె

గోళాలతో చెలిమి
మెళవించిన నరుడు
ఘూగోళమున కరుణ
పూర్ణాహుతిని గొనియె

నవక్రాంతి

నీకాంతి కిరణాలు
నిఖిల సృష్టికి శాంతి
తోరణాలై సమత
కారణాలై వెలయు

నీ కనుల ప్రేమరస
నిర్ఝరులు పెల్లుబికి
మరుభూములే పంట
మాగాణులై తీరు

నీపదన్యాసాల
నిర్వక్ర విక్రమో
ద్ధతిలోన దానవత
హతభాగ్యమైపోవు

నీదు దరహాసాల
మందార వల్లరులు
మానవత్వపు మహా
మంగళ పతాకలౌ

నీరాకతో ప్రజల
నైరాశ్యములు డుల్లి
నవనవోన్మేషమై
నవజగతి ప్రభవించు

విరియుమా ! విరియుమా
విశ్వవీధి నవకాంతి
సంక్రాంతి శుభకాంతి
జన హృదయ విక్రాంతి

ఓ మహాత్మా!

నా దేశాన్ని
పతనోన్ముఖం నుండి
దౌర్భాగ్యం
జీవితాన్నుండి
ఉదరించు
ఓ మహాత్మా
ఉద్ధరించు!

బాహ్యాడంబరాల
బరువుల్ని వర్జించి
అంత స్సౌందర్యాల్ని
ఆరాధించే పటిమ
ప్రసాదించు
ఓ మహాత్మా
ప్రసాదించు।

అల్ల కల్లోలాల్ని
అకాల వెల్లువల్ని
మనోయవనికల్లో
మండుతున్న విభేదాల్ని
నిరోధించు
ఓ మహాత్మా!
నిరోధించు

అనాథుల ఆర్తనాదాల్ని
అక్రమ వ్యామోహాల్ని
అంటరాని తనాల్ని
అహంకారాల్ని
పరిహరించు మహాత్మా!
పరిహరించు

ఆచారాల పేరిట
అనాచారాల్ని
అనురాగపు వారధితో
అధిగమించే నేర్పు
కలిగించు
ఓ మహాత్మా!
కలిగించు!

అందాల సుమవనంగా
ఆనందాల పరిమళంగా
నవ్య భారతావని
వర్ధిల్లాలని
ఆశీర్వదించు
ఓ మహాత్మా!
ఆశీర్వదించు!

5-8 1970

వినతి

సాంబశివా ! మహావిధి విషాదితమః పటలాంబురాశిలో
లాంబర క్రీడలన్ దవిలి తౌల్యము వీడగలేని యజ్ఞులన్
దాంభిక మూలకందమగు తావుల ప్రోవుల ద్రేపఁ జుండి నీ
శాంభవ శాంకరీ వివిధ శక్తులతో మరలింపవే హరా

నీదగు సృష్టిజాలమును నెత్తుటేరుల ముంచజూచు నీ
మాదకతా విమత్తులను మౌనముతో గమనింతువా ప్రభూ !
పాదవిఘట్టనన్ విగతప్రాణులజేయుచు లోకరక్షకై
క్రోధ దవానలోజ్జ్వలిత ఘూర్ణితనేత్రము విప్పుమో హరా !

భద్రవిఘాత రౌద్రతర దుర్వారశక్తుల జృంభణమ్మునన్
ఛిద్రవిఛిద్రమై జగతి జీర్ణకృశాహతశేషమయ్యెడిన్
రుద్ర ! భయంకరా ! ప్రళయరూప మహోజ్జ్వల ఫాలనేత్రుడా !
క్షుద్రవిహీనభావ పరిశుద్ధముగా మహాదిద్దుమో హరా !

లేవిట నీతిచాపములు వెశము మానవసంఘమందు న
స్నైవిధినైన బెత్తనము నెర్పవ నందెడి లక్ష్యమొక్కటే
స్థావరమై యనంత పరితాపము గూర్చెడి గుండెలోతులన్
కావ గరాగదే పెనువికారపు బెంపుల ద్రుంపుచున్ హరా।

మెత్తని పల్కులందు సుతిమెత్తని కత్తులదాచి నేర్పవన్
యొత్తిడిలేనిమార్గమిది యొక్కని నెన్నికచేయుడంచు మా
కుత్తుకమీదగ్రొక్కి తమ గ్రూపుకు ఎచ్చముగట్టి దేశమున్
గుత్తకుగొన్నయల్లచను కూళమిమెత్తిరెంచరా। హరా।

ఎడుగడేని లేని ధరణీపెలవాలన కూలిపోవగా
వేడుకజేసినాము పెనుపీడలరక్కసి జాడలేని బల్
పోడిమిదారులన్ బ్రతుకుపోకపెపొంగు లెలార్చునంచు నా
రూఢిగ నమ్మినాము శివరూపగుణాకర శ్రీకరా హరా।

గోతులుద్రవ్వుచుండిరయిగో కులపాంసులై వికారపు-
న్నేతలు జీవనాడులతి చేర్పిన కేలబిగించి దేశవి
ఖ్యాతి కళంకమార్గము లఖాతములై జనరాజ్యపాలనో
ద్ద్యోతములో విపద్వికట ధోరణిజృంభణమొందగా హరా।

ఒక్కరి యున్నతిన్గనియు నోర్వగలేని యసూయబారికిన్
జిక్కియు దుఃఖభారమున చిందులుద్రొక్కుచు నాగ్రహంబు వే
గ్రక్కెడివారికిన్ తగిన గమ్యపథమ్ముల గాంచునట్టి పెం
పెక్కకజేయరా సరగ వేల్పుదొరా త్రిపురాంతకా హరా!

ఈసున పల్లవించి చిగురించు సహంకృత దోషమానసో
ల్లాస విభూతులన్బెనగి రాశికిపనకి బ్రాకజాలకన్
మోసపు వాగురన్దవిలి యిందుగతిన్ దలపోయ లేయున్
గాసిలి జెందువారలను గావగ దిక్కిటువెగా హరా!

కొందరు సర్వసంపదల కోశములై వెలుగొందుచుండగా
గొందరు లేమిపాలబడి కుందుచు కర్కశజీవనాధ్వరం
బందున జిక్కి వ్రేలుచును పైకొనుబాధల రక్తగాథలన్
డెందము వ్రీలిపోవ గనువేలర చంద్రకళాధరా! హరా

రేపటిముద్దకోసమయి రెక్కలుముక్కలు జేసుకొన్నటో
దోపిడిమూక తంత్రమున దొంగిలిపల్లగ మ్రింగివేయగా
కోపభరమ్ములైన కనుగొల్కుల నిప్పులు రాలుచుండగా
మాపటిసంజలో మతులుమండెడి వైనమదేలరా! హరా!

ఇక్కడి తంత్రజాలముల కెక్క భీతిలి నక్కియుంటివో ?
ఎక్కడనుంటివో ? జగము నేగతిదీర్చగ బూనుకొంటివో ?
మక్కువ నిన్ను గొల్చు నభిమానుల వేదన గాంచకుంటివో ?
నిక్కపువేల్పు వీవనుచు నెంచిన నేమిఫలంబురా హరా

చిత్తము వ్యాకులాన్విత విదీర్ణము జీర్ణమునై విశృంఖలా
యత్తము జేయుచున్నయది యౌవనకాలవశీకృతమ్మునన్
మత్తున దోగుచున్నయది మౌనిగణాంచిత విశ్వమౌళి వే
యుత్తలపాటుదల్చి తగయున్నతి గూర్పగ రమ్మురా హరా

అవని యగ్నితాప జనితాధిక కోప భరమ్ములన్ సదా
భారమునైన మానసము ప్రజల దివ్య సుధామధూక్తి వా
ద్వారల గ్రుమ్మరించియు నుదారదయాసముదాయ కోటితో
వారణ జేయవేర మునివందిత జీవకృపాకరా హరా

ఉత్తము నమ్మి యీప్రజల రాజ్యముకై పరికల్పి మంత్రవ
చ్ఛక్తిని ధారవోసి నవశాంతిని గూర్చ దలంచి వ్యగ్రమా
భక్తిని దేశమాత పద పద్మములందు నిల్పి యే పురా
వృత్తికి దేవులించెదను — ముచ్చటదీరగ జెప్పుమో హరా!

వాయక శ్రామికావళికి బట్టినదుర్దశ బాయజేయగా
నాయువు ధారవోసితి వినమ్రుడనై తపమాచరించితిన్
కాయము దప్పనన్ జనవికాసమె ధ్యేయముగా పునర్నవ
శ్రీయెసగారు సత్కృషివిశేషముకై ధృతినిమ్మురా ! హరా !

ఈ నటనాలయంబున నటింపగ నేడికచేవలేదు నా
ప్రాణముమీదుకట్టి స్వభావసమాశ్రయరీతులన్నిటన్
ధ్యానము నిల్పిచేసిన ప్రయత్నములన్నియు లిప్తమాత్రలో
హానిక దప్పుచున్నయవి పూర్వవిశేషఫలంబుచే హరా !

నీ నయనాంచలాల ప్రవహించెడు నిశ్చలకాంతిలోన యే
జ్ఞానము విస్తరించును దిశాంతములన్నిట తాండవించు నా
లోనరహించిమించు రసలోకములన్నియు ఏవేవె యో
మానితభక్తపాల ! నిగమాగమలోల ! పరాత్పరా ! హరా !

మంగళశాసనమ్మున నమంగళజాలముబారద్రోలగన్
మంగళగౌరిగూడి యిటమాహృదయాతరమందు నుండుమో
యంగజగర్వభంగ ! రిపుహంతక ! సాధుజనాంతరంగ ! ని
స్సంగ ! భవాంతభావవిభ ! శాంతిమహోదయ భాస్కరా హరా !

9 9 1965

జ్ఞాన యోగి

శ్రీమధురార్ద్రగీతముల జిప్పిలు నిస్తులగోస్తనీ రుచుల్
రామపదారవింద రుచిరార్ణవభక్తి ప్రభావిభూతికిన్
ధామములై విశాలజనతానుతయోగము నందుకొన్న శ
్యామలమూర్తి దాశరథి కావ్యప్రణేతకు కేలుమోడ్చెదన్

పావనులూరు రాగము లవారిగ గుప్ప హృదంతరాలలో
రాచప్రణమ్ములై సలుపు రక్కసికోర్కెల మూలతత్త్వమున్
పీచమడంచి దివ్యగుణప్రేరణదీప్తులు విస్తరిల్లగా
యోచనజేసినట్టి రసయోగ గుణాకరు బ్రస్తుతించెదన్

ర ముని సేవలోవిధి విరామములేని మహానుభూతితో
మామక మానసాంబుధిని మైపరపించు సుధామయోక్తులన్
కోమల శబ్దజాలమున క్రొవ్విరితేనియలూరు పద్దెముల్
నేమముతో రచించిన పుత్రుని గోపవిప్రు నెన్నెదన్

ఈ విపరీతమేమి యిటులెవ్వరుజెప్పరి రాచవిత్తమున్
దేవుని భోగభాగ్యములు దీర్చగ నెగితి వెచ్చపెట్టితో
ఆవలగల్గు కష్టముల ంఎంములన్నది నూహ యవో
కావ నిచ్చువారి ఁధికారము నెర ంమ్మి కొంచిచో

శ్యామల వర్ణదేహునకు చక్కని కెంపుల లాంహారముల్
రాముని నీడయైమెలగు లక్ష్మణమూర్తికి పైడిహారముల్
భూమిజముద్దుదీర సరిముక్కర పచ్చలహారముల్ పం
ధాముని నమ్మియిచ్చి సులతానులఖైదున స్రుక్కినావుగా।

నీ కలంబు రామరమణీయ పదంబుల గ్రుమ్మరించి పే
రాల మూలమట్టముగరాలిచి నిశ్చలభక్తిభావమే
బాసయంచు నమ్మి పలువాములాలి మొక్కబోవక
జెసన పూజలే నిను విశిష్టమనీషగ జాటుచుండెరా।

రెయికిరేయి నీఋణము రెక్కలుగట్టుకు వాలినట్టులా
సాయము బొక్కసాన జమజగ్గిన యూరవాస్యమెట్టదో
న్యాయముపాయమో? మనసుకందగరాని మరే ప్రభావమో ?
మాయురె। నీదుభక్తి పెరుమాళ్ళనునైతము బంటుజేసెరా ?

కోవెలగట్టినావు సరిగోపురమున్ నిలబెట్టినావు యే
త్రోపలులేని భద్రగిరి తోరపుతీర్థముగా రచించి నీ
పావన భావనాగరిమ భక్తినిగానము జేసినావహో !
దేవుని పూజలోమునిగి దివ్యతనందితి రామదాస వై !

ఈ జన్మాంతంబు పలికించితి కమ్మనిపాటలందునన్
రాజితకీర్తినీయు రఘురాముని ప్రేమఫలమ్ముగోరి నీ
రాజనమెత్తినావు విపులంబుగ కైతలవెల్లువన్ శర
ద్రాజిత చంద్రకాంతియమృతంబు నిలాతలి నిండిపోవగన్

ఏ యుగమందు ఎంచెల నింపుగరామునికిచ్చినావో ? నే
డాయుగమందె మేము పలురక్కులదైవము కన్నుగప్పయే
మాయనుగుప్పయైన బహుమానములన్నిటి చప్పరించి గో
మాయులమించినాము జగమందున మానితభక్తశేఖరా !

పాపభయంబుసున్న పొరపాటున సత్యము సున్న మా
గోపన వృత్తులెన్న నెరిక్రూరత పోలికలేదుసున్న యీ
తాపముతీరదన్న దనదాహపురీతులు మారవన్న యే
శాపము హేతువన్న మన సంస్కృతి వక్రతజెందగా ఋషీ !

దాన నిదానముల్ వెగటు దండనభీతిహుళక్కి నవ్యతన్
గానని చేతముల్ మఱియుకాతరదృష్టి వికారముల్ సదా
మానవజాతి వేదనలు మాన్పెడి నిర్మల సత్యమార్గముల్
జ్ఞాన ప్రపూతమై వెలుగి నొందినిబల్కుము యోగిపుంగవా ?

తాతలనాటి సాగరికతా చరితా ప్రతిభావిశేషముల్
పాతరద్రవ్వి రాసులను బండ్లకునెత్తి తెలుంగునాటలో
చేతన మేలుకొల్ప కృషిజేసెనె ధీరుల నూత్నభావ హే
లా తరళాంతరంగులను లెస్సగ బ్రోచుత హే కవీశ్వరా

కైమోడ్పు

పల్కెను బల్కులో నమర భారతి రూపము తొంగిచూడగా
తిల్కము దిద్ది తెన్గుసతి తేజముకొద్ది దీర్చి నట్లుగా
చిల్కిన భావసంగతుల జీవన మాధురి తొల్కి నట్లుగా
ఒల్కఁగ నొల్చు కావ్యముల నెంటలనూర్చితి తుమ్మలాన్వయా

ప్రాతపురాణ భాగముల భద్రముగానిటు సంగ్రహించి వి
ఖ్యాతి దలిర్ప కైతలని కౌతుకమొప్పగ విఱ్ఱవీగుచున్
నీతులు జెప్ప లోకులను నిందయొనర్చెడి తెర్వు బోవకన్
నూతన భారతీయ రమణోజ్జ్వల కాంతుల రక్తి జూపితో

సాధు పవిత్రు గాంధిముని సత్యవచోనిధి నాత్మగాధలన్
వాసిగు జాతిసంపద కనారతమౌ రతనాల రాసులన్
గాదెలకెత్తినావు కవిగా ఋషిగా వెలయించి నావిలన్
వాదములేదు నీకుసరివారలలోన కళాప్రపూర్ణుడా !

కోమల భావనామృతపు కూటములై రసరాజ్యసీమకున్
భూమికలై నవీన కవిపూర్ణముతో ముడిగూర్చి నిల్పగా
జన్మముదాల్చి కావ్యములనేకము వెల్వడ జేయుచున్న యా
ధీమణి సీతరాము కవిదేశికునకిదె కేలు మోడ్చెదన్

ఇంతకు నింతగాగ తెలుగింతయు పెంపుదనంబులందగన్
పంతముబూని నిల్చి యిల పల్కువెలందికి నింపుఁ గూర్చగా—
శంతను పుత్రువోలె నిజశాబ్దిక భీష్మప్రతిజ్ఞ బూనుచున్
వంతలు వైదొలంగి చనవర్ధిలు పూర్ణమనీషవై చనీ!

18 12 1969

నివేదన

సోదర రక్తధారలను చూఱలుగైకొని మానవత్వమే
చెదని వక్రమార్గములజేయుచు తామసరూపధారులై
వేదన చెందువారికి నివేదనసేయగ సాధుతత్త్వమున్
వాదొనరించి పెంగడిసుపాయములన్ ఘటియింప లెమ్మురా

ఎండిన గుండెలున్ కటువు నెమరరేని యపూర్వవాసనల్
పండిన పాపకృత్యములు పౌరధనాపహరణైక బుద్ధులున్
నిండిన కూటభావములు నీతిదొరంగిన భ్రాతృవైరముల్
చెండుము నిష్కళంకమయ జీవనమున్ సృజియింపనమ్మురా

వాదుల పాదులంబెరికి వన్నెఘటించెడి మేటదారులన్
బోదెయివోవు స్వేచ్ఛాంతర భూరివిభూతుల సర్వసంపదల్
గాదెలు నిండిపోవు నిగారపుపూరుల వారసత్వమే
మాదిని మానవాభ్యుదయ మార్గములో మునుసాగిపోవరా!

చెడుములోన లోకములు శ్రీకరమై తనరారునంచు నె
చ్చెతములోన నమ్మి తగుశాస్త్రుల శాంతివాదంబు నాచ్చినా
హేతువు నత్తెరింగి సుఖవాసుల దీనుల గుండెమంట లో
లోతుల నెదియాది జనలోకమువర్ధిల దీక్షబూనరా

3 3 1969

వేడికోలు

గోచులు ముంతలున్ మురికికుప్పలు బొంతలు చింకిచాపలున్
యాచనతోడి జీవనము యాంలిమెంటల ాలగోడులున్
తోచనికాపురంబు తోడలొక్కడి గంపెడు పిన్నబిడ్డలున్
మోచుటకంటె తానంముచ్నదె వేరెటయెంచి చూడగన్

కూడునుగుడ్డలేక నెదకోర్కెలు దీరెడిరీతి బిడ్డలన్
వేడుకబెంచలేక నడివీధుల పాలొనరించి జాతిలో
నాడుల జీవసంపదలు నంజెడివారికి దోడునీడలై
గాడినిదప్పువారలను గాంచగ గుండెలు బండలయ్యెడిన్

ఎల్లెలు పట్టణాలెచట బట్టనిరీతిగ పెర్గుచున్న యీ
ఎల్లలవాపలన్ బడులపేర్మినిజేర్చగ చోటులేదులే
చల్లని నీడనైన తగుశాలలు నెయెడ గానరావుగా
తల్లులు దండ్రులారా నిజతార్కికబుద్ధిని జూపుడీయెడన్

పూటకు పూటకుం బెరిగిపోయెడు యీ నరజాతికెందునన్
చోటసలెడి ఘాతలిని జూడగభుక్తికె దారిలేదు మో
మోటముచేని సత్యమిది మాన్యులువేగమె యీప్రమాదమున్
దాటెడురీతులన్ వెదకి తద్దయు బాసటనిల్వగావలెన్

3 11 1975

జయగీతి

లెమ్ము లెమ్ము సత్వరమ్ము
భారతీయ యోధుడా
రమ్ము రమ్ము ధర్మసమర
రంగమందు నిలువగా

అన్నదమ్ములందు కలత
లున్న చేటు మూడురా
ఐకమత్యమన్న గొప్ప
ఆయుధమ్ము తెలియరా

మతముపేర తోటివాని
కుతక నరుక తగదురా!
హితముగూర్చ లేనిమతము
విడచి మనుట మేలురా

కులము పేర పెనుభూతం
కోరలూడ పెరుకరా!
ప్రగతి మేలి బాటలో
జయము నొందె సుఖమురా!

జాతిగౌరవమ్ము మించు
ఖ్యాతి యేమిగలదురా!
ఇల్లు దిద్దుకొనుటలోన
ప్రల్లదమ్ము వీడరా!

తల్లి యొకతె భరతమాత
యుల్లమందు నిలుపరా!
పొల్లు మాటలేల జయము
కొల్లగొనుట తెల్పరా

3 3 1964

జే జే లు

దేశభక్తిని తెల్పు గీతులు
ఎక్కి మేనులు పుల్కరింపగ
జాతిహృదయపు లోతులందున
చిలికితివి నవచేతనమ్మును

అమరకవి ఓ అప్పరాయా
అందుకొనుమా వందనమ్మిదె!

జనులవాడుఁ నుడుల లోగల
ముద్దుపల్కుల నుద్ధరించియు
సొంపమెసగగ ముత్తెములుగొని
గుచ్చి బాసకు కూర్చితివి మేల్ ।

భావదాస్యపు బంధనంబుల
చిక్కివడలిన చక్కదనముల
తెలుగు కన్నెల దీనవృత్తము
నొక్కి చెవులకు నెక్కజేసితి ॥

నవనవోజ్జ్వల కవనరీతుల
సోయగంబులు చూడ నొల్లని
పండితుల పాషండ వాదము
ఖండ ఖండముగాగ చెండితి ॥

ప్రాతక్రొత్తల భావసంపద
మేళవించెడి మూలమెరిగి
ఎలుకుసతి కను విందుగాగను
పసడి జిలుగుల దాట దీర్చితి ॥

కొసరి తేనియయుచుల తెగ్గప
సంఘ సంస్కరణాభిలాషను
రంగరించిన భంగిమలతో
ఆణిముత్తెపు నాణెమొప్పగ
విత్తితివి సరిక్రొత్త కథలను ॥

జాతి పతనపు సరళిదెల్పెడి
కన్యశుల్కపు కల్మషమ్మును
కడుగు నాటక కళను చూపితి
పాత్ర చిత్రణ పాటవమ్మున ॥

చైతన్య స్రవంతి

మతము మతముకు మధ్యవైరపు
మచ్చరమ్ములు నిచ్చగింపక
ఎల్ల మతముల నుల్లసిల్లెడు
నామమేదో చాటిచెప్పితి ॥

వ్యష్టితత్వము దానవత్వము
హీనమని వినిపించు మమతల
పెంచి వెలుగును నించి జగతిని
మంచి తనమున మించినాడవు

అమరకవి ఓ అప్పరాయా
అందుకొనుమా వందనమ్మిదె ॥

కర్పూర నీరాజనము

వందనమో గాంధితాత !
శాంత హృదయాధినేత

పరపీడాకర దుఃఖిత
పరితాపజ్వలిత మాతృ
శృంఖల విచ్ఛేదనకై
శంఖము పూరించినావు ॥ వం ॥

ప్రత్యణువున రగిలి రగిలి
ప్రజావహ్ని ప్రజ్వలింప
శాంతియోధ ! సత్యాగ్రహ
సమరము నడిపించినావు ॥ వం ॥

సకలాయుధ నికరాన్విత
సైన్యచమూ సన్నద్ధుల
ఆత్మ బలోన్నత శక్తిన
అవలీలగ గెల్చినావు ॥ వం ॥

దిక్కుతెన్ను తెలియరాని
దిశవిశిత మానవాళి
అశ్రుకణము లరసి మనో
విశ్రాంతని ఒసగావు || వం ||

మానవుడే మాధవుడని
మనుజసేవ మధుసేవమ్మని
వెలిజనముల వల వంతను
తలపోసి తపించినావు || వం ||

సాహసమే ప్రత్యూషము
సాధనమే నిఖిలోర్వీ
సుగతి మూల సోపానము-
ప్రగతిమయ ప్రద్యోతము || వం ||

శ్రీకర మధు శివకర పథ
శింజిని రవరంజన మౌ
నాకముగా నవభారత
లోకము మారించినావు || వం ||

భారత జన భావాంబర

తారకవై తమోహారిణి

శాలు వై శోభాయమా

హంతువును అందుకొనుము

వందనమో గాంధితా

భారత హృదయాధి

సంస్కృతి

జయతు జయతు

భారతమాతా ।

జగవందిత

శుభచరితా

జగమాస జయవిహారి
ఘాపదాస్య బంధహారి
స్వేచ్ఛారథ సూత్రధారి
ప్రేమాస్పద ప్రియగాత్రి
నిరతసత్య నియమశీల
సమతానవ శాంతిహేల

దీప్త క్రాంత దీపలోక
నిఖిల నిగళ నిర్మూలక

మాతృ హృదయ [illegible]మాలా
[illegible]గితా తం [illegible]యాప

జగదంతర శాలలోన
కనుమలిగిన కాంతిరేఖ
రగిలించిన రాజర్షీ
దీక్షకై వాక్షకై
ధరణిగుండె ఝల్లుమనగ
వర్ణభేద వైరములను
పెకలించిన ప్రియ బాపూ

దురావేశ ప్రభంజనుని
దరహాసపు తరంగంతో
నిరోధించు సుపరాక్రమి

దిశావలయ తిమిర హరా
సుజనార్ణవ సుధాకరా
పూత చరిత లోకనుతా !
సద్వందిత జననాయక !

జయతు జయతు
జాతిపితా
జనవందిత
శుభ చరితా !

18 9 1961

భారత భానుడు

స్వాతంత్ర్యపు రథసారథి
స్వేచ్ఛాయు శాంతిదూత
సంసారాల కల్పాయుడు
భయమెరుగని ధీమంతుడు

భారత పుణ్యాల పంట

వేడివేడి నిట్టూర్పుల
వాడిన పువు జీవితమును
ప్రేమామృత చిగురించెడు
జాతులను చరియించిన

సద్గుణ సందోహ లహరి

అధునాతన ప్రజారాజ్య
పథనిర్మాత మహాశిల్పి
నిరుపేదల వెనుబాముల
పరిమార్చగ శపథమూని

శ్రమించిన త్యాగశీలి

కుటిల శృంఖలముల త్రెంచి
[illegible]టుసౌఖ్యం పండించెడి
వెలుతేని ఎయులులేని
పరివర్ధిత తరుణావని

ఆశించిన అమరమూర్తి

మానవమేధోంతరాల
మణిమోహన నవభావన
మండిత కోటీరకోటి
మసృణారుణ కిరణావళి

సృష్టించిన శాక్యమౌని

సామ్యవాద సమరాంగణ
శాత్రవగణ విచ్ఛేదక
భారత జన హృదయాబ్జపు
పక్షాంచల పరితోషక

భాస మానభాను డతడు

13 6 1964

మహా పథికుడు

తెగలు కొనియెడి దాస్యశృంఖల
కాళరాత్రుల కటిక చీకటి
సాంద్రదోలగ ప్రతిన బూని
వీర భారత యోధుడా!

[illegible]చి పరతంత్రపు పిశాచుల
పీచ మణచగ దేశవాసుల
నొక్కుబాటను నడిపి గెలిచిన
మొక్కవోవని వీరుడా!

[illegible]రమ్ముల నిద్రమేల్కొన
నరనరమ్ముల శక్తిగిల్కొన
క్రాంతి కాహళ గళము నొత్తిన
శాంతి భారత పుత్రుడా!

భారతీసతినొసటి కుంకుమ
పండు వెలుగులు జిమ్మువరకును
గుండె గుండెకు నీదుస్మరణమె
అండయై నడిపించురా!

మాతృ సేవా దీక్షాకంకణ
మానవోన్నత మహాలక్ష్యవ్రత
జయము జయమో జాతినాయక
జయము జయము జయహో!

★

అతినిర్మల మమతామతి
వాతవాంఛిత సత్యనిరతి
సుమపేశల భావోన్నతి
కమనీయమ్మౌ కాంతి!

తొలకరి

పుడమి ఒళ్లి వేడు
పొంగి పోతుందీ
క్రొత్త నిసువును చంత
ఎత్తుకో సుందీ !

తొలిమెరుపు కాంతిలో
గల వలపు క్రొమ్మెరుగు
కలబోసి కౌనిలోన
పులకరించిందీ !

ఆషాఢ జీమూత
ఘోషోద్ధృతంబులను
పొలయల్క పల్కులుగ
తలచు కొంటుందీ !

సలిల ధారాబద్ధ
సంపర్కమున దోగి
ప్రియ వశంవదవోలె
హొయలు జూపిందీ

చైతన్య స్రవంతి

తరితీపు మురిపాలు
నెం వేరెసలి మెచ్చి
పచ్చి బాలెంత కను
విచ్చి కులికిందీ!

నవ్వులో నవతెత్తి
ఒ య్యగన్పడింల
నవ్వన్ని సోయం పు
పడువ మొలికిందీ!

ఏర్వాక

తొలకరి మొయిలులతో త్రుళ్ళింది నభము
కలతదేరిన రైతు కదలెను పొలము
కరువు రక్కసి క్రూర కంఠమ్ము నులుమ
ధరణి తన్మయభావ తాండవమ్మాడ
శార్వరి పులకింప జనత నుతింప
ఏర్వాక పూర్ణిమా! ఏతెంచవమ్మా!

గ్రుక్కెడు నీరముల్ గ్రోలనులేక
స్రుక్కిన జీవుల సొలపులు వాయ
కారుమేఘము గ్రమ్మె గగనభాగమున
ధారలను జిమ్ముచు ధరణి గ్రుమ్ముచును
పూర్వ తాపము బాపు పండువై తనర
ఏర్వాక పూర్ణిమా! ఏతెంచవమ్మ!

11-7 1973

పంటసిరి

తొలిజల్లు వచ్చింది
తొలకరించింది
పదవోయి రైతన్న
పాటు చెయ్యంగ

హలమె మన సౌభాగ్య
బలమనుచు నాటి
పొలము దున్నాలోయి
పొలికేక బెట్ట

కదలరా వడివడిగ
పదను చెడకుండ
అదనులో విత్తనము
వెదజల్లవలెను

అడవులును బంజర్లు
వనువుగా జేసి
సహకార సేద్యమును
సాగించుమన్న

తరుణ మందున పనులు
తెరువెరిగి చేయ
ఎపుగా పైరెదిగి
కాపు ఎదున్న

విదిలించరా నిదుర
ఎదిరించరా శక్తి
పసచెడును నీ విపుడు
ప్రాల్మాలియున్న

తొలికారు మలికారు
బాలిగల్గి రాల
ఇనుమ గజ్జెలతల్లి
వెను దిరుగునన్న

బలము నీవే జాతి
కలిమి నీవేరా!
పాతరల బంగారు
పంట నింపుమురా

14-3-1960

దీపావళి

దీపావళి దీపావళి
దివ్యనవ్య శోభావళి

సంమారక నరకాసుర
పరికల్పిత క్రరాళాం
ధారాకృతి దౌర్జన్యము
దివ్యశిఖా దీప్తులతో
పరిహరించు పర్వదినం

దీపావళి దీపావళి
దివ్యనవ్య శోభావళి

పైశాచిక వాంఛాపరి
దహ్యమాన దానవాళి
చైదమ్ముల జనియించిన
మలిన మరణకలితములౌ
సమరాశ్రులు జగతికనుల
కడిగి విమలకాంతి నింపు

దీపావళి దీపావళి
దివ్యనవ్య శోభావళి

ర్యాగోజ్జ్వల రాగామల
రక్తిమతో దిక్తటముల
దివ్వెలన్ని తేజోవహ
పరిపుల్లిత వింశములగు

దీపావళి దీపావళి
దివ్యనవ్య శోభావళి

నరకాసుర పరిరంభం
నరలోకపు టురికంబం
చిరకాలము జీవించదు
విరిగి ధరణినొరగు ననుచు
ప్రవచించెడి పర్వదినం

దీపావళి దీపావళి
దివ్యనవ్య శోభావళి

25 10-1961

కాంతిధార

సాత్రాజితి సముద్రాన్నా
సరిజ్ఝరీ తటిల్లతల
మొలకెత్తిన ఆశావళి
పులకించిన శోభావళి

వక్రభావదైత్యుల ని
ర్వక్రచక్రధారాహతి
ఛేదించిన శౌర్యావళి
చిత్రవర్ణ తారావళి

తమోచ్ఛన్న తత్త్వాలకు
దారుణ సంఘాతమైన
పర్వదినం హేరావళి
ప్రమోదాల నాట్యరవళి

నరనారీ హృదయాంతర
పరివర్ధిత తరుణశక్తి
విజయగాన ఘనకాహళి
[illegible]

రక్తపిపాస యుద్ధోన్మత్త
నర్తించరి నరకాసురి
శక్తి నణచు విజయదేవి
శరదిందిర దీపావళి

పెంజీకటి పెకలించు
కెంజాయల ప్రసరించే
మరోదివ్య తిలకావళి
ధరణికి నవహర్షావళి

16-10 65

పౌష్యలక్ష్మి

తెలుగింటి మొగసాల
జిలుగు ముగ్గులుదీర్ప
తెలుగమ్మ మోములో
వెలుగు నిగ్గులు గూర్ప

ఏడాది కొకమారు
ఎతెంతు వీనాట

సస్యలక్ష్మి మోద
లాస్యాల కింకిణీ
ర[illegible]ములు ప్రతిగృహా
రావముల నినదింప

ఎడాది కొకమారు
ఎతెంతు వీనాట

సవధాన్య సంకలిత
విధ సుమరంజములన్
తలదాల్చి గొబ్బిళ్ల
లలవాకిటను నిండ

ఏడాది కొకమాయి
ఏతెంతు వీనాట

రంగిపల్లుల తీరు
సంగారం మొనగూడ
హరిదాసు సంకీర్త
సానంద మొప్పారం

ఏడాది కొకమాయి
ఏతెంతు వీనాట

రంగు గవిశన దాల్చి
గంగిరెద్దులు ఆడ
వీక్షించు పురజనుల
వేడ్క హద్దులుమీర

ఏడాది కొకమారు
ఏతెంతు వీనాట

పోతలుంచిన గొర్రె
పొట్టేళ్ళ తలపోరు
ఎండెమొడ్డిన వారి
పట్టుఎల లాగిమీర

ఏడాది కొకమారు
ఎతెంతు వీ[illegible]

నిక్కి రెక్కలనార్చి
కొక్కొరోయని కూస
కత్తులను ఒండొంటి
కుత్తుకల మత్తరిల

ఎడాది కొకమారు
ఎతెంతు వీనాట

ఊరూర యువజనుల
యుత్సాహములు పొంగి
ఆటపాటల క్రొత్త
యందాలు సమకూడ

ఏడాది కొకమారు
ఏతెంతు వీనాట

ముద్దబంతులు నగసు
ముడిచి వన్నియలాడ
కన్నెఝుంముల పళలు
కరిగి వాకలువార

ఏడాది కొకమారు
ఎతెంతు వీనాట

రైతు నట్టింటిలో
రాశవార్ నిండార
గుమ్మముల పూఎండ
గుత్తు లూగిసలాడ

ఎడాది కొకమారు
ఎత్రెంతు వీనాట

21-9 1961

కౌముదీమహోత్సవము

ధవళ దవళాచ్ఛాది తాధుం
తరుణభార వయో విలాసం
ముగ్ధమోహన రూపసుందరి
స్నిగ్ధహాస కపోలయుగళము

లందుహత్తిన జిలుగుసొగసుల
నందుకొన్నది కౌముదీప్రభ

లలిత లలిత కషాయ రంజిత
రాగ పల్లవ తరులతాతతి
కురులనెరి పత్రాంచలమ్ముల
కోరిదిద్దిన వెలుగు పూవుల

సరుల నభినవ సోయగమ్ముల
సంతరించెను కౌముదీప్రభ

చికురముల ఎహో మౌక్తిక
విహ్నముల నౌప్పారు శాద్వలి
మనోముకురము ఎరియు కౌతుక
మార్గమునవడి నిర్గమించిన

శరత్పాండుర కిరణజాలము
బంపె వసుధను కౌముదీప్రభ

భూమివడిలో నడలనేర్చుచు
సుడుల తరగల బెడగువలపుల
జడిమతోలెగ పలువరించెడి
కదలివెలదికి తెరవులరసెడి

రూపగుణ విలసన్మహోత్సవ
రుచిరబింబము కౌముదీప్రభ

మధుమాసము

వకుళ మల్లీ
ముకుళ సుమముల
ధరణి క్రొత్తం
దనము వలచెను

క్రొన్ననల జిగి
వన్నె సొగసుల
పున్నెమై విరి
కన్నె కులికెను

నిగు కెంపుల
సిగ్గు దొంతర
మొగ్గలామని
యగ్గలించెను

అడవిమోదుగ
ఎడద ఎర్రని
పూలగుత్తుల
మాల లూగెను

పల్లవారుణ
పత్రజాలము
తెల్లదిక్కుల
పల్లవించెను

మృదుల కోమల
మధు రసాలము
ప్రసవ భరముల
వసుధ వాలెను

తరుల శాఖల
దాగుచుకోయిల
కలరవమ్ముల
దిశలు హెచ్చెను

మధు ప్రపానో-
న్మత్త బంభర
ఝంఝగానా
నందమొసగెను

లలితమంజుల
లతలు రసభర
ఫలముల వనీ
తలము నిండెను

మధుర మధుధా-
రా స్రవంతులు
మహానివిప్పలి
పొంగు చుండెను

కాలపురుషుని
ఖేల నమ్మల
లీల లామని
నోల లాడెను

లోక మోహన
శ్రీకర మైత్రి
నవవసంతమ్మ
ఏగు దెంచెను

20 2-1961

చైత్రసుందరి

వలపు తలపుల వల్లి కాంతి
పుల్కరించగ పుడమి దెసలను
చైత్రసుందరి చాతురీకృల
చిత్రములవలె విప్పులొత్తెను

పూలతేనెల జాలులో నవ
భావనాంకుర పారవశ్యము
కన్నుగ్రేవల కదలుకొనగ నును
సిగ్గు దొంతర మొగ్గ దొడిగెను

అధరముపై మధురహాసము
కదలి యౌవనగరిమ చాటగ
మాధవునిగని మంజులాకృతి
మేల్పురుచులను నూలుకొల్పెను

కొదమకోయిల కుహుకుహూరుత
గళములో మధుగాన వాహిని
తనదు ప్రాయపుగొనబు దెల్పగ
తరుణి చైత్రిమ తరలివచ్చెను

26 2-1974

వలపు పిలుపు

తెలిమబ్బు తెరలలో
కులికెడి సోమా!
వెలికిరా రావోయి
ఓ చందమామా

చుక్కవలతికి మమత
చిక్కనైనది యేమొ?
మక్కువతో నినుదలచి
సొక్కుచున్నది లోన

చిక్కనటు రిక్కలకు
దక్కనటు నటియించి
ఒక్కపరి మొయిలు గమి
నక్కుచున్నావేల?

నీపైన తమిమిగుల
నిల్పినవి జక్కవలు
కనుచాటు పడినీవు
కలత పెట్టెదవేల?

చెలిదలచి మదిసొలసి
కలగుండు పడిఎలిచి
ఎలుగిలందున చింత
తెలుపుకొంటున్నాయి

పరువంపు సునుసిగ్గు
తెలిమరుగు దొంసాని
కలువకన్నియ వలపు
తలపుగను గానలేదా ?

చదల నిసుగనరేక
ఎద వసట పోచలుకొన
కరగు కన్నీరంత
కాసారమై నిలా

తావులన్ని వెలుగు
ప్రోవులై పులకింప
వంతలన్నీ తొలగి
వింత సొగసులునింప

రావోయి రావోయి
రా చందమామా !

12-3-1964

ఉత్కంఠిత

వంశీరవ సుధారసం

వశం వదనురా సఖా !

మందర ధర సుందరాకార

మమత నిలువకున్నదిరా

నెలరాజును గూడికలువ

నెమ్మికులుకు చున్నదిరా !

సరస నీవెవని ఎక

సక్కెమాడు చున్నదిర !

వలపురేని చెలిమి దొరగి

వనము చిన్నవోయెనురా !

ఒంటిరి ననుజూచి యమున

కంటనీరు దొరలెనుం !

పద్మాలయ హృదయాధిప

పదములనే నమ్మితిర !

రక్తిలోల భక్తపాల

శక్తిలేని దాననురా !

యువతి గణమనోవిజయ
కామితార్థ కల్పద్రుమ !
మురళీధర మధురాధర
కరుణాకర మొరవినర !
సిరిపతి నను విడగింపక
దరిచేర్చగ రమ్మురా ।
మనసులోని ఆమితీరగ
మధురగీతి పల్కించర !
గానామృతరస ధునిలో
రేణువగుచు తేలుదుర
రారా [illegible] మాధవా ?!
ప్రణయ రాజ్యరమాధవా ?!

12 7 1962

జాతి సంపద

మనసు మల్లెల మంచితావుల
మందహాసము చిందులాడే
పలుకులందున భావసంపద
పరవశమ్మున వ్యక్తపరచే

పాలబుగ్గల పసిడినిగ్గులు
సంతసంబుల జాలిమొగ్గలు

లోకమందలి చీకుచింతల
బాకుపోటుల తాకులెరుగని
కన్నుగొలుకుల కాంతివెన్నెల
కమ్మసోనల గ్రుమ్మరించే

పసదనమ్ముల మిసిమిముద్దులు
బాలవీరులు పూలతేరులు

అమ్మఒడిలో చదువుబడిలో
ఆటపాటల నలరించే
మాయమర్మపు ఛాయతెలియని
తీయ రసముల తేనెవాకలు

నవ్య రాగానంద రూపులు
చిద్విలాసులు చిన్నిపాపలు

26-11-1963

ఉగాది

ఈ యుగాదికి తెలుగు
లుప్పొంగుతున్నారు
వభావముల మధువు
లాని విక్రయించారు

జిలుగు పలుకుల మేని
వెలుగులను గన్నారు
ముందు తరముల సుఖము
లందె మసుంచారు

తల్లి భాషకు ఋణము
చెల్లించుచున్నారు
అనురాగ బలముతో
ఐక్యమై కదిలారు

వేగిరముగా ముందు
కేగ తలకొన్నారు
కలయిక ల మినిక్రో
గెలు బలముగన్నారు

చైతన్య పరిపూర్ణ
జాగృతిని వలవారు
శరదిందు వదనులై
రము గదియించారు

నిజము యిది తెలుగిమ్మ
త్రోత్సవము సుమ్మ
అపుడు యుడు తెలుగింటి
ఆంఎములు కొడి!

ఆ వా హ న

రారండి రారండి !

రండి సోదరులార !

తెలుగింటి దోరముల

దివ్య తోరణమాల

ప్రేలాడ సంఘటిత

వెలుగులే పారాడ

అకలంక స్నేహాళి

యజరామరముగాగ

మమకారముల ద్రుమము

మందారములు పూయ

మరులుగొను హృదయాల

మాధుర్యములు పంచ

జనని కన్నులకాంతి

చైత్రరూపము నిండ

పాడిపంటల కలిమి
పరిశ్రమలలో బలిమి
భావితరముల మేలు
బంతులై భాసింప

శుభకామనల జగతి
సురుచిరమౌ ప్రగతి
జనలక్ష్యమై వెలయ
జయనాదములు విరియ

రారండి రారండి !
రండి సోదరులారా !

చిన్నారికి

చిన్నారి పొన్నారి చిట్టిపాపాయి!
ఏమి చేస్తున్నావు ఎరిగింపవోయి!
ఆటలేమీయిపుడు ఆడుచున్నావు
పాటలేమీ నీవు పాడుచున్నావు ?

పదములను చిరునోట పలుకుచున్నావ ?
చదువులో గడితేరి ఫలమందేవ ?
ఆగడము చేస్తేను అల్లరంటారు
అమ్మాయి నీతోడ ఆడుకోరాలు

మంచిగా నీవుంటె మెచ్చుకొంటారు
అనురాగమాలవని ఆదరిస్తారు
అందుకే వ్రాశాను అందుకోలేఖ!
మామయ్యమాటలను మరచిపోబోక

పంపుచున్నానిందు నిండుముద్దులను
పంచుకొండీతోటి బాలలందరును
ఇంతటితో యీలేఖ నిలుపుచున్నాను
వీలుచూచుక మళ్లి వ్రాసిపంపేను

★